క్లుప్తంగా

సన్మానం



నర్సంపేట : స్థానిక 22వ డివిజన్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యను పదవీ కాలం ముగిసిన సందర్భంగా నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆదివారం ఘనంగా శాలువాతో సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి కొయ్యాడి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా రవీందర్‌రావు మాట్లాడారు. సాంబయ్య పదవులకు వన్నె తెచ్చేలా సేవ చేశాడని చెప్పారు. అనంతరం సాంబయ్య మాట్లాడారు. వార్డు ప్రజల సహకారంతో అభివృద్ధికి పాటుపడ్డానని తెలిపారు. అధికారం లేకున్నా ప్రజాసేవలోనే కొనసాగుతానని చెపాపరు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు దండెం రతన్‌కుమార్, వేముల సారంగం, శ్రీనివాస్, కటారి ఉత్తమ్‌కుమార్, వేముల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి..



రాయపర్తి : మండలంలోని కేశవాపురం ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయురాలు ఆడెపు జయశ్రీని పాఠశాలను ఇన్‌స్పైర్ కార్యక్రమంలో జాతీయ స్థాయి నిలిపేలా కృషి చేసినందుకు సామాజిక ఉద్యమకారుడు చిలుముల కృష్ణ ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం కృష్ణ మాట్లాడారు. ఉపాధ్యాయురాలు జయశ్రీ కృషి ఫలితంగానే విద్యార్థి పాలపిందల శివకుమార్ ఇన్‌స్పైర్ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాడని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వంగాల హేమ, మాజీ సర్పంచ్ పున్నమయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ సరస్వతి, ఉపాధ్యాయులు సంతోష్, గుజె సుధాకర్, చిలుముల బాబు, ఆశావర్కర్ నీలం పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయానికి రూ.2.25 లక్షల వితరణ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 15వ డివిజన్‌లోని మొగిలిచర్ల జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయురాలు (ఎస్‌జీటీ) కరుణ స్కూల్ గ్రంథాలయ అభివృద్ధికి రూ.2.25 లక్షల సాయం అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు శౌరీలమ్మ–బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం సాయం అందజేశారు. అలాగే 150 మంది విద్యార్థులకు రూ.75 వేల విలువైన యూనిఫాం అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఎన్‌సీసీ చీఫ్ ఆఫీసర్ రవీందర్, అలూమ్నీ కమిటీ అధ్యక్షుడు తానం మనోహర్, కోశాధికారి కైలాస భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల పంపిణీ



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని మహేశ్వరం జెడ్పీ సెంకడరీ పాఠశాలలో విద్యార్థుల పోటీలతో ముద్రించిన క్యాలెండర్లను విద్యార్థులకు హెచ్‌ఎం స్వరూప ఆదివారం అందజేశారు. అనంతరం హెచ్‌ఎం మాట్లాడారు. దాతల సహకారంతో క్యాలెండర్లు ముద్రించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ జిల్లెల భవానీ, ఎంపీపీఎస్ హెచ్‌ఎం సరిత, ఉపాధ్యాయులు రమేశ్, వేణు, బాబు, అర్జున్, కరుణాకర్, రాజేశ్వరి, శ్రీలత, రేఖ, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ బ్యాంకు ఎదుట నిరసన



నల్లబెల్లి : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటం లేకుండా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారంటూ మండలంలోని డీసీసీ బ్యాంక్ ఎదుట దళిత సంఘాల నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జన్ను జయరాజు, పులి రమేష్, కొమ్ము రవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

నర్సంపేట : పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన కురిమిల్ల కృష్ణ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణాప్రతాప్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.5 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ల రామచంద్రారెడ్డి, కొంపెల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి, తదితరులు



సంగెం : జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. నర్సంపేట, వర్ధన్నపేట, నల్లబెల్లి, నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపూర్, రాయపర్తి, సంగెం, గీసుకొండ, పర్వతగిరి తదితర మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, స్కూళ్లలో, విద్యాసంస్థల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, నాయకులు జాతీయ జెండా ఎగరేసి ప్రసంగించారు. గ్రామాల్లో, పట్టణాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పలు చోట్ల గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత, విద్యార్థి, యువజన, ఇతర సంఘాల నాయకులు కూడా జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. స్కూళ్లలో, కళాశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



నర్సంపేట : జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



గీసుకొండ : ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో..



నల్లబెల్లి : జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



సంగెం : ఎంపీడీఓ కార్యాలయంలో..



నర్సంపేట రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



పర్వతగిరి : విద్యార్థులతో సీఐ రాజగోపాల్, పోలీసు అధికారులు, తదితరులు



పర్వతగిరి : ఎంపీడీఓ కార్యాలయంలో..



ఖానాపురం : ఎంపీడీఓ కార్యాలయంలో..



దుగ్గొండి : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్ రవిచంద్రారెడ్డి



నల్లబెల్లి : జెండా వందనం చేస్తున్న ఎస్సై గోవర్ధన్, తదితరులు



నల్లబెల్లి : జాతీయ జెండా ఎగరేస్తున్న ఎంపీడీఓ నర్సింహమూర్తి



రాయపర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..



చెన్నారావుపేట : సొసైటీ ఆవరణలో..

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

● ఏసీపీ తిరుపతి

ఐనవోలు : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని మామునూరు ఏసీపీ తిరుపతి సూచించారు. మండలంలోని పున్నేలు శివారులోని ఏకశిల టెక్నో స్కూల్, జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన స్పార్కింగ్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. దేశం బలం ఆయుధాలలో కాదని.. యువత జ్ఞానంలో ఉందన్నారు. స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయమని చెప్పారు. కాలం విలువ గుర్తిస్తేనే విజయం పొందగలరని తెలిపారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన సినీ గేయ రచయిత కాసర్ల శ్యాం మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవడమే ముఖ్యమని చెప్పారు. పట్టుదలతో ముందుకు సాగితే విజయం ఖాయమన్నారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏసీపీ తిరుపతి

తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల శ్రమ, ఉపాధ్యాయుల కృషి, యాజమాన్య ఆశయాన్ని దృష్టిలో ఉంచుకుని ఇష్టపడి చదివాలని చెప్పారు. ఐఐటీ పోటీ పరీక్షల్లో అర్హులైన వారికి నగదు పారితోషికం ప్రకటించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కొండల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

● మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారక్కపేటలో మాజీ ఎంపీపీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ రోడ్డులో హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహ ఏర్పాటుకు సుదర్శన్‌రెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, జెడ్పీ ఫ్లోర్‌లీడర్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సుదర్శన్‌రెడ్డి

పెద్ది స్వప్న, పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, నాయకులు కక్కెర్ల శ్రీనివాస్, ఊడుగుల ప్రవీణ్, గందె శ్రీనివాస్, వక్కల చంద్రమౌళి, ఓదెల రవి తదితరులు పాల్గొన్నారు.

'రేవూరి వ్యాఖ్యలు సరికాదు'

గీసుకొండ : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ నాయకులు పోలీసు ధర్మారావు, బోడకుంట్ల ప్రకాశ్, కొల్పుల కట్టయ్య, సిరిసె శ్రీకాంత్ అన్నారు. మండలంలోని కోటగండి సమీపంలోని పీడీఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్‌లో మండలంలో రేవూరి, కొండా, పొంగులేటి వర్గాలుగా విడిపోయి ఉన్న క్రమంలో పార్టీని చక్కదిద్దుకోవాలని హితవు పలికారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డిని అవమానిస్తే ఊరుకోమన్నారు. మండలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ 60 శాతం మందికే వర్తించిన విషయంలో కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమేనా? అని సవాల్ విసిరారు. బీఆర్‌ఎస్ హయాంలో మంజూరైన నిధులను తామే మంజూరు చేశామంటూ ప్రచారం చేసుకోవడం ఎమ్మెల్యేకు తగదన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కొల్లూరి రవీందర్, నాయకులు పూండ్రు జయపాల్‌రెడ్డి, చల్లా వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'నాలుగు పథకాలు అన్ని గ్రామాల్లో అమలు చేయాలి'

నర్సంపేట రూరల్ : అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, ఇతర నాలుగు పథకాలు అమలు చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేటలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మండలానికి చెందిన ఒక గ్రామంలో మాత్రమే ప్రారంభం చేస్తున్నట్లు ప్రకటించడం మోసం చేయడంగా అభివర్ణించారు. అన్ని గ్రామాల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేయకపోతే పెద్దఎత్తున ఆందోళనలు తప్పవన్నారు. సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, నాయకులు మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కొడారి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, బీరం మాధవరెడ్డి, వల్లాల కరుణాకర్, అల్లి రవి, పెండ్యాల మునేందర్, పెండ్యాల భిక్షపతి, బూస రాజు, చుండు ప్రశాంత్, చేరాల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



చెన్నారావుపేట : పట్టా అందజేస్తున్న ఎమ్మెల్యే



రాయపర్తి : మహబూబ్‌నగర్‌లో..



గీసుకొండ : కొనాయమాకులలో..



సంగెం : షాపూర్‌లో..



నర్సంపేట రూరల్ : పర్శనాయక్‌తండాలో..

● ఎమ్మెల్యేలు మాధవరెడ్డి, యశస్వినిరెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని నర్సంపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, యశస్వినిరెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఇతర వక్తలు స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర నేతలు, అధికారులు లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేసి మాట్లాడారు. చెన్నారావుపేట, నెక్కొండ, ఖానాపురం మండలాల్లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రొసీడింగ్ అందజేసి మాట్లాడారు. అలాగే రాయపర్తిలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, గీసుకొండలో ఎమ్మెల్సీ సారయ్య, సంగెంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, నర్సంపేట మండలంలోని పర్శనాయక్‌తండాలో, దుగ్గొండి మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పర్వతగిరి మండలంలో డీపీఓ కల్పన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అర్హులకు పథకాలు అమలు చేస్తామన్నారు. తొలుత సభల్లో రేవంత్‌రెడ్డి పథకాలను ప్రారంభించాక చేసిన ప్రసంగాన్ని ప్రజలకు వినిపించారు. కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలకు సాయం



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో క్రీడాపోటీల నిర్వహణ, విద్యార్థులకు బహుమతుల కోసం పంచాయతీ కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు అతడి తమ్ముడు విజయేందర్ జ్ఞాపకార్థం రూ.18 వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్‌ఎం జయతో కలిసి కృష్ణంరాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్‌ఎం జయ మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు కానిస్టేబుల్‌గా పని చేసిన అతడి తమ్ముడు విజయేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి జ్ఞాపకార్థం తోడ్పాటు అందించారని చెప్పారు.

'బీసీలు ఐక్యత చాటాలి'

నర్సంపేట : బీసీలు ఐక్యత చాటాలని రాష్ట్ర బీసీ ప్రతినిధి, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ కోరారు. బీసీ చైతన్య సైకిల్ యాత్ర శనివారం రాత్రి నర్సంపేటకు చేరుకోగా జానయ్య ఆధ్వర్యంలోని బృందం సంఘీభావం తెలిపింది. అనంతరం జానయ్య మాట్లాడారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తుతూ ఐక్యత చాటేలా సభ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బీసీ సామాజికవర్గానికి చెందిన రాజకీయ నాయకులు, మేధావులు, కవులు, కళాకారులు పాల్గొనాలని కోరారు. సైకిల్ యాత్ర ఆదివారం నెక్కొండకు బయల్దేరగా కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, నాయకులు బూడిద ముకేశ్, చాడ శ్రీమతరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమాల్లో సిద్దేశ్వర్, చాపర్తి కుమార్, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

'ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తొలగించండి'

పర్వతగిరి : ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తొలగించాలని రాష్ట్ర అంబేడ్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో ఏడు శాతంగా ఉన్న అగ్రకులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయడం సమంజసం కాదన్నారు. ఏడు శాతంలో ఐదు శాతం ఉన్నత వర్గాలకు చెందిన వారే ఉండగా కేవలం రెండు శాతం మాత్రమే పేద వర్గాలుండగా పది శాతం ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్ అమలు చేస్తే విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కనకరాజు, వల్లందాస్ లక్ష్మణ్, జిల్లా అనిల్, చిన్నపెల్లి వెంకన్న, మాలోతు భద్రు, సింగారపు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ ఎదుట ఆందోళన



నల్లబెల్లి : దుగ్గొండి మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన పెసరు గంగాధర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందగా స్థానిక కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబం మండలంలోని జ్యోతి భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబీకులు మాట్లాడారు. జ్యోతి గ్యాస్ ఏజెన్సీకి చెందిన ట్రాలీ ఢీకొట్టడం వల్లే గంగాధర్ మృతి చెందాడని వాపోయారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఘటనా స్థలికి ఎస్సై గోవర్ధన్ చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడి శాంతింపజేశారు. ఘటనపై విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు.